

# బంగారు సంకెళ్ళు

— కె.కె. రఘునందన —

''ఆ తరువాత ఏమైంది తాతయ్యా!'' కుతూహలంగా ముందుకు జరిగి ప్రశ్నించాడు ముకుంద్.

''అది చూసిన కాకిమూక ఆ ఎలుగును వారించి, నీకు దాని ప్రాణం తీయాలనుంటే మేం చెప్పినట్లు చేయి...'' అని ఇంకా చెప్పబోతుంటే–

''ముకుంద్, ముకుంద్..'' అంటూ ఆపసోపాలు పడుతూ వచ్చింది రమ్య.

''ఇక్కడున్నావ్రా వెధవా! ఇలారా.. నీకు మేథ్స్‌లో హోంవర్కు ఎంతుందో తెలుసా? ఈ దిక్కుమాలిన చోటికి రావద్దంటే వస్తావు.'' అని వీపుమీద ఒక్కటిచ్చి ముకుంద్‌ను లాక్కుపోయింది.

మాధవరావుకు కించిత్ బాధ కల్గింది. మిగతా పిల్లల్లో ఉత్సాహం సడలిపోకుండా కథను నడిపించాడు. ''ఒరే చైతూ! మీ పిన్నిరా.. పరిగెత్తుకొస్తూంది'' అని ముడుకుతో పొడిచాడు వరుణ్.

ఆమె వచ్చి ''చైతూ ఏడీ'' అని అడిగింది. ఎవరో సైగచేస్తే కుర్చీవెనగ్గా నక్కిన చైతన్య రెక్కపట్టుకుని బయటకు లాగింది.

''పిల్లలకు కథలు చెప్పటం వరకూ బాగానే ఉంది కాని, మస్కాలు కొట్టడం మప్పద్దు. శర్మ మేస్టారి దగ్గర ప్రైవేటుందని చెబితే వినకుండా వచ్చేసాడు పద పద..'' అని తీసుకెళ్ళిపోయింది.

కథ చెబుతున్నంతసేపూ ఎవరో ఒకరు వచ్చి పిల్లలను తీసుకెళ్ళనే ఉన్నారు.

చివరికి మాధవరావు ఒంటరిగా మిగిలాడు.

గోధూళి వేళ సాయంసంధ్య అందం తిలకిస్తున్నా ఏదో వెలితి మనసును మెలిత్రిప్పుతూంది.

అందంగా సాగిన తన బాల్యం రంగుల దృశ్యకావ్యంలా చెక్కుచెదరకుండా గుండెలో నిక్షిప్తమై ఉందింకా. ఈ పల్లెలో చదువులెంత ఖచ్చితంగా సాగిందీ తెలుసు. ఒక్క తప్పు చేస్తే తొడపాశాలు పెట్టేవారు. అలాటి ఆ రోజుల్లో కూడా ఆటపాటలకి, ఉత్సాహాలకి ప్రతిబంధకాలుండేవి కావు.

గాలిపటాలు ఎగరేస్తూ వినీలాకాశంలో విన్యాసాలు తిలకించేవాళ్ళు.. రామాలయం వెనుక కోనేట్లో.. మర్రిచెట్టు కొమ్మంమీంచి గెంతి ఈదటం.. కోతికొమ్మచ్చి.. గోళీలాట.. బచ్చాలాట.. బొంగరాలు త్రిప్పటం.. జోరాబాల్.. దివాణంలో దాగుడుమూతలు.. అప్పుడప్పుడు ఆవూరి సంత తోటలోకొచ్చే రంగులరాట్నం ఎక్కడం.. కుమ్మరికాణా దగ్గర తోలుబొమ్మలాట చూడ్డానికి డేరాలకింద నుంచి దూరటం.. ఇలా ఎన్నెన్నో షడ్రుచుల మేళవింపు బాల్యంలో చవిచూసాడు.

ఏవీ ఆ అంబరాన్ని చుంబించిన సంబరాలు అణగారిపోయాయా! అలనాటి వీధి అరుగుల మీద అలికిడులు అంతరించిపోయాయా! ఒకనాటి ఉత్సాహాలకి గోరీకట్టినట్లనిపించింది మాధవరావుకు.

''మీరింక లోపలికి రావచ్చు..'' అని కేకేసింది మహాలక్ష్మి.

వాలుకుర్చీ మడచి పట్టుకుని లోనికి నడిచాడు మాధవరావు.

అతన్ని చూడ్డంతోటే మనవలిద్దరూ వచ్చేసి కాళ్ళను చుట్టేసారు.

''మీ అమ్మలేదా?'' అడిగాడు మనోజ్‌ను బుగ్గమీద ముద్దిస్తూ.

''లేదు.. మీటింగుందని వెళ్ళింది.'' ముద్దులొలుకుతూ పలికాడు.

''ఏవే రాకానీ.. మీ అమ్మను ఏడిపించుకు తింటున్నావా? మీ అమ్మకి నువ్వే మందులే!!'' అన్నాడు నవ్వుతూ మాధవరావు రాణి బుగ్గమీద చిటికె వేస్తూ...

''మీ కోడలు వినదంటే అంతెత్తున లేస్తుంది. వూరుకోండి మీరు మరీనూ..'' నొచ్చుకుంది మహాలక్ష్మి.

''అది లేదుకాబట్టే నాకింత ధైర్యమే పిచ్చిమొహమా!'' నవ్వాడు ఉల్లాసంగా మాధవరావు.

''తాతయ్యా! తాతయ్యా! మాకు మంచి పద్యం మప్పవా... మాకెంతసేపూ ఇంగ్లీషేకాని తెలుగు చెప్పరు'' అని గడ్డం పట్టుకు బ్రతిమిలాడింది రాణి.

''ఆ, వినండయితే.. నేను చెప్పినట్లుగా మీరు చెప్పాలి...''

''ఓ! అలాగే.''

''చేత వెన్నముద్ద.. చెంగల్వ పూదండ.. బంగారు మొలతాడు పట్టుదట్టి.. సందెతాయెతులను.. సరిమువ్వ గజ్జెలు.. చిన్నికృష్ణ నిన్నె.. చేరి.. కొలుతు..'' రాగయుక్తంగా చెబుతూ వారిచేత ఒకటికి రెండుసార్లు చెప్పించాడు.

ఆ పద్యం చదువుతుంటే మాధవరావులో గతం నీడలా కదిలింది. రామబ్రహ్మం మేస్టారు తనకి మప్పడం.. తిరిగి తను పిల్లలకు చెప్పటం గుర్తొచ్చింది.

''చేతవెన్నముద్ద.. చెం..గ..ల్వ... మా అమ్మ'' పిల్లలిద్దరూ ఉలిక్కిపడి లేచారు.

''ఏమ్రా మీకేమని చెప్పాను. మీ ఇద్దరికీ మీ మేడమ్ బండెడు వర్కు ఇచ్చిందని చెపితే ఈయనగారి దగ్గర కూచొని పద్యాలు నేర్చుకుంటున్నారా పాపం!! ఈయనగారికేం చచ్చేదాకా తీరికే.. మీకింకా బోలెడు భవిష్యత్తుంది'' అనేసి పిల్లలిద్దరినీ ఈడ్చుకుని గదిలోకి వెళ్ళిపోయింది.

కోడలు గంగ ప్రవర్తన మాధవరావు హృదయాన్ని అస్తవ్యస్తం చేసింది.

ఆమె ఎత్తిపొడుపులో ఎంతటి అపశబ్దం దొర్లినాసరే తనలో తప్పులేదని గ్రహించి మనసుకు సర్దిచెప్పుకున్నాడు.

''మీరేం తేరగా కూచుని తినటంలేదు. మీకూ పెన్షన్ వస్తుంది. మీ ఖర్చులు మీరూ పెడ్తున్నారు. అటువంటప్పుడు ఆనిందలు మీకెందుకు. వాళ్ళకి తోచిన విధంగా వారిని చేసుకోనివ్వండి'' అని భర్తను దెబ్బలాడింది మహాలక్ష్మి.

''అదికాదు లక్ష్మీ. ఈరోజుల్లో పిల్లలకి బుర్ర పిచ్చెత్తేలా చదివించకూడదు. మెదడుకి కనీస విశ్రాంతి అవసరం. నాకేం వాళ్ళని పాడుచేయాలని కక్షా! చెప్పు.'' భార్య ముందు తన భావాలు బయటపెట్టాడు.

రాత్రి పదయింది. మాధవరావుకు కునుకురాలేదు. కిటికీ దగ్గరగా వెళ్ళాడు.

పిల్లలిద్దరి ముందు పుస్తకాల దొంతి పేర్చింది కోడలు. మనోజ్, రాణి నేలమీద పుస్తకాలు పెట్టి అదేపనిగా రాస్తున్నారు.

''ఒక్కో 'వర్డ్' ట్వంటీ టైమ్స్ రాయాలి తెలుసా

తాతయ్యా! లేకపోతే ముడుకులు మీద కూచోపెట్టి చదివిస్తారు.'' ఎప్పుడో ఒకసారి మనవలు గోడు వెళ్ళ బోసుకున్నారు.

ఒకప్పటి వర్కులు.. విద్యార్థులు చేయగలిగేవిగా మాత్రమే ఉండేవి...

మనోజ్‌కి రెప్పలు వాలిపోతున్నాయి. రాణి ఊగు తోంది. ''ఏయ్ ఏమిటిది.. లెండి.. ఇంకా రెండు పేజీల వర్కుంది. పడుక్కుంటారా.. లెండి.. లెండి'' అని ఇద్దరి భుజాలు కుదిపింది గంగ.

వాళ్ళు త్రుళ్ళిపడ్డారు.

''అమ్మా.. అమ్మా.. నిద్రొస్తూందమ్మా. ఉదయం త్వరగా లేచి చేస్తామమ్మా. బ్రతిమాలుతున్నారు.''

''మీరీ వర్కు చేస్తేగాని విడిచేది లేదు. నిద్ర మొహాలు మీరూను.'' అని వాళ్ళ మొహాలమీద ఫ్రిజ్ లోంచి నీళ్ళుతీసి చల్లింది.

ఒక్కసారి త్రుళ్ళిపడ్డారు పిల్లలు.

''ప్లీజ్ అమ్మా! ప్లీజ్..''

కనికరం లేకుండా వారిని నిర్బంధి స్తునే ఉంది గంగ.

''వెధవ మొండితనాలు మీరూను.. వర్కు కంప్లీట్ చేస్తారా లేదా!'' చిన్న బెత్తంతో ఇద్దరినీ కొట్టింది.

మాధవరావుకది అమానుష చర్య అనిపించింది. పశువులు సైతం అలసిసొలసి వచ్చిన లేగదూడలను ఆప్యాయంగా సాకుతాయి. కాని మనిషైవుండి పసివారి శారీరక ఇబ్బందులను గ్రహించకుండా కిరాతకంగా ప్రవర్తించటం అనుచితమ నిపించింది.

ఒక్కసారి ప్రభంజనంలాటి ఆగ్రహం ముప్పిరిగొన్నది. భార్య మహాలక్ష్మి వారింపుతో ప్రయత్నం విరమించుకున్నాడు. వెనుదిరిగి ప్రక్కచేరాడు. కళ్ళంట నీళ్ళు...

• • •

''ఒరే మీ అందరికీ ఈరోజు నుంచీ దసరా సెలవులు కదూ! మీరంతా వస్తారా! నాల్గురకాల ఆటలు మప్పుతాను..'' అని అందరినీ అడిగాడు మాధవరావు.

అందరూ తలలూపారు.

తను ముందర వెళ్ళి కొండవారన పాండవుల మెట్టదగ్గరుంటానని చెప్పాడు. ఒకరొకరుగా అందరూ అక్కడికి చేరారు.

పిల్లలందరికీ మాధవరావును చూడ్డంతోనే గ్రీష్మంలో చలువపందిరి కనిపించినట్లయింది. కారు మొయిలుకు స్పందించే నెమలికిమల్లే ఆనందం పురివిప్పింది వారిలో...

''ఉత్తేజ్ ఏడీ?'' మాధవరావు దగ్గర ఎక్కువ చనువుగా మెసిలేవాడు రాకపోవటంతో ప్రశ్నించాడు.

''వాడికి నవోదయ స్పెషల్ కోచింగ్ ఉందట. రాడు..'' కల్యాణ్ చెప్పాడు.

''పోనీలెండి'' అని సంచిలోంచి ఒకటొకటే సామాన్లు క్రిందపెట్టాడు.

ఓ పెట్టెనిండా రంగు రంగుల గోళీకాయలు.. మరో పెట్టెలో బొంగరాలు.. నులకతాళ్ళు.. రంగు కాగితాలు, కత్తెర.. ఎర్రటి బిళ్ళపెంకులు.. సోడాకప్పులు..

వీటన్నింటినీ చూసేసరికి పిల్లలందరి కనుల్లో వింత కాంతులు.. ప్రాణాలు లేచొచ్చినట్లుగా ఊపిరిపీల్చారు.

''వీటిని ఆడ్డానికి.. కరుణ్, కల్యాణ్, నీలిమ, నితీష్, అంకిత, మీరంతా ఇటురండి..'' అని పిలిచి వారిచేతిలో గోళీలుంచాడు.

ఎదురుగుండా కంచీ (చిన్నగొయ్యి) త్రవ్వాడు. ఆట పద్ధతి చెప్పాడు.

''ఓడితే మాత్రం గుంటుకుంటూ రావాల్సిందే..'' హెచ్చరించాడు.

మరో నలుగురిని పిలిచాడు.

''బొంగరం అంటే ఎరగరా మీరు.. ఇదిగో ఇదే. భూభ్రమణం పాఠంలో మీకు చెప్పలేదూ!?''

''లేదు. గ్లోబు చూపించి చెప్పారు.'' నిర్మల చెప్పింది.



## లెక్చరర్ బ్రహ్మానందం



నిజజీవితంలో లెక్చరర్‌గా పనిచేసిన హాస్యనటుడు బ్రహ్మానందం వెంకట రమణారెడ్డి దర్శకత్వంలో వస్తున్న 'రియల్ స్టోరీ'లో లెక్చరర్ పాత్ర పోషిస్తున్నారట. తన నిజజీవితంలో జరిగిన కొన్ని సీన్స్‌ని డైరెక్టర్‌గార్కి చెప్పి, అవే సీన్స్ పెట్టించాడుట బ్రహ్మానందం. అందుకే తను బాగా చెయ్యగలిగానని, చాలా నాచురల్‌గా ఆ సీన్స్ ఉన్నాయని, ఐయామ్ వెరీ హేపీ అని శలవిచ్చారు బ్రహ్మానందంగారు.

## యుక్తాముఖి

★ మేడమ్ మీతో ఇంటర్వ్యూ కావాలి?

ఓ.కె. అడగండి.

★ మీ విజయానికి కారణం?

నా కృషి, పట్టుదల, మా పేరెంట్స్ సహకారం.

★ ఈ అకేషన్‌ని ఎలా సెలబ్రేట్ చేసుకున్నారు?


చాలా హేపీగా, థ్రిల్లింగ్‌గా

★ మీ కోరిక?

పిక్చర్స్‌లో అవకాశం తప్పక రావాలని, మెగాస్టార్ చిరంజీవి గారి పక్కన నటించాలని

★ ఆల్ ది బెస్ట్ మేడమ్

- విరాజి




''పోనీ వినండి.. దీని చుట్టూరా ఇలా నులకతాడు చుట్టుకుంటూవెళ్ళి చివరిగా నేలమీదకు ఉరికించి విడిచిపెట్టాలి. అప్పుడు చూడండి నాసామి రంగా..'' అని బొంగరానికి తాడు చుట్టివదిలాడు.

బొంగరం గిర్రున తిరుగుతుంటే ఇంద్రజాలం చేసినట్లుగా అనిపించింది పిల్లలకు.

''తాతయ్యా! మేం త్రిప్పుతాం...'' అని ఉరకలెత్తారు. ఒకరొకరికే ఎలా త్రిప్పాలో చేసి చూపించాడు మాధవరావు. నిర్మలకి, కమల్‌కి తప్ప అందరికీ వచ్చేసింది. ఇంకా ప్రాక్టీసు చేయమని చెప్పి మరికొందరికి ఏడుపెంకులాట మప్పాడు.

అలా అందరినీ ప్రతి ఆటలోనూ భాగస్వామ్యం చేసాడు.

సాయంత్రానికి ఆనందంగా ఇంటిదారి పట్టారంతా.

• • •

''మాధవరావుగారూ! మీకిది మంచిపని కాదు... పిల్లలను పాడుచేయాలని కంకణం కట్టుకున్నారా! ఎందుకండీ వాళ్ళకి చెత్తవెధవాటలు మప్పుతున్నారు. బొంగరం తెమ్మని ఒకటే నస. అవి త్రిప్పుతూ కూచుంటే చదువులు చెట్టెక్కుతాయి.'' వీధి చావిడిలో కూర్చున్న మాధవరావుమీద యుద్ధానికి దిగాడు చివరిల్లు భుజంగం.

''జేబులో గోళీలు నింపుకున్నాడు మావాడు. అడ్డంమాట దేవుడెరుగు.. వాట్ని గొంతులో వేసుకుంటే.. ఏమౌతుంది. దయచేసి మావాడ్ని చేరదీసి ఆటలవైపు ఉసిగొల్పకండి. మావాడు అసలే స్కూల్ ఫస్ట్...'' అని ఎగిరిపోయింది మునెమ్మ.

మాధవరావు మది ఉధృత నదికి మల్లే సుళ్ళు తిరిగింది విచారంతో.

''నాన్నా! నాన్నా! ఏమిటి మీరు చేసినపని. ఆ పసివారి జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారు. వారి విలువైన కాలాన్ని ఆటల పేరుతో కాలరాస్తున్నారు. కథలు కాకరకాయలు అని వారిని చదువులు లేకుండా చేస్తున్నారు. ఊర్లో నేను తలెత్తుకోలేకపోతున్నాను. మీపని మీరు ప్రశాంతంగా చేసుకుని ఉండండి'' ఒంటికాలిమీద లేచాడు కొడుకు.

''ఈరోజుల్లో ర్యాంకులు, ఫస్టు మార్కులు అంటూ అంతా పరుగులెడ్తుంటే ఈయనగారేమో బిళ్ళంగోడు, బొంగరాలు అని పిల్లలను తప్పుదారి పట్టిస్తున్నారు. తలపండింది తప్ప ఇంగితం ఒక్కపిసరైనా లేదని ... త్రింది.

అన్నీ భరించాడు మాధవరావు.

''ఏమండీ!'' ఆ చల్లని చేయి మహలక్ష్మి... తెలుసు. ''బాధగా ఉందా.. కాలం ... మారింది. మనుషులు మారారు. ఇప్పటివారు ... బంగారంలాటి బాల్యానికి మీరు నిర్వచనం ... లని చూసారు. కాని మీకు ఎదురైంది? ... నుంచీ మీ గురించి మీరు ఆలోచించండి'' స్పష్టంగా చెప్పింది మహలక్ష్మి.

మాధవరావు వీధిలోకి చూస్తూ కూర్చున్నాడు మౌనంగా... ఎప్పటిలా పిల్లలు అతని చుట్టూ ... వలేదు. ఎవరైనా పిల్లలు వీధిలోకి పొరపాటున ... బెత్తం పట్టుకుని అదిలిస్తూ వారిని ఈడ్చుకెళ్ళే తల్లులు కనిపిస్తున్నారు.

ఎవరి గూటిలో వాళ్ళు తమ చిలకలను బంధిస్తున్నారు. ఆ పంజరంలోనే ఉంచి శాస్త్రాలను నూరిపోస్తున్నారు.

అందమైన బాల్యంలో బుట్టెడు పుస్తకాల్లోని పుట్టెడు జ్ఞానం వారి మెదడులో కుమ్మరించినా ... మరుగయ్యే కమనీయ సన్నివేశాలను కల్పించలేరు వారికి.

మనిషి మనుగడలో అతి సుందరమైనదీ, అద్భుతమైనదీ బంగారంలాంటి బాల్యం.. అది తమ తరం వరకూ, సంపూర్ణంగా స్వేచ్ఛగానే అనుభవించారు ... అనుభూతి చెందారు.

అందుకే తామంతా ఈతరంవారికి ఆ అనుభవాలు, అనుభూతులు చెప్పగలుగుతున్నారు.

కాని నేటితరం.. రేపటి తరానికి గడిచిన బాల్యం గురించిన తీయని స్మృతులు వివరించేందుకు ఏముంటాయని?

కిలోలకొద్దీ పుస్తకాలు వీపున మోసేవాళ్ళమని, ఆటలంటే అస్సలు ఎరగమని.. హోంవర్కు పేరుతో ... హింసలిలావుండేవని గోడు పెట్టవచ్చుగాక!!

పవిత్ర నదుల సంగమంగా.. సకల కళలకూ, సాంప్రదాయాలకు.. సంస్కృతికీ పుట్టినిల్లుగా నిలిచిన భరతభూమి.. నేటికీ అదే సార్థకత నిలుపుకోవచ్చు.

పాడి పంటలకూ, ప్రకృతి వరప్రసాదమైన అటవీ సంపదకూ కాణాచి అయిన ఆంధ్ర స్వర్ణాంధ్ర కావచ్చు!

కానీ ఇవేవీ బంగారు సంకెళ్ళలో బందీ అయిన బాల్యాన్ని విడిపించలేవు. ఈ కంప్యూటర్ యుగంలో- ర్యాంకుల పర్వుగులో జరిగిన తొక్కిసలాటలో బలైన బాల్యాన్ని బ్రతికించలేదు.

నిన్నటి తరంలో అందమైన అనుభవాలకు- ఈ సహస్రాబ్దిదాకా మూగసాక్షిలా నిలిచిన మాధవరావులో నిర్లిప్తతే.. ఏ క్షణం చూసినా...

★